బ్యాడ్మింటన్ క్రీడాకారుల ఎంపిక

బాలానగర్: దక్షిణ మండల అంతర్ విశ్వ విద్యాలయ టోర్నమెంట్‌కోసం జేఎన్‌టీయూ హెచ్ పురుషుల బాడ్మింటన్ జట్టు ఎంపిక పోటీలు గురువారం వర్సిటీలోని ఇండోర్ స్టేడియంలో జరిగాయి. స్పోర్ట్స్ కౌన్సిల్ కార్యదర్శి ప్రొఫెసర్ ఎన్‌ఎస్ దిలీప్, డాక్టర్ నల్లగొండ అశోక్ పర్యవేక్షణలో ఈ ఎంపికలు నిర్వహించారు. వివిధ కళాశాలల నుంచి 65 మంది క్రీడాకారులు పోటీల్లో పాల్గొన్నారు. ఎంపికైన జట్టు, డిసెంబర్ 23 నుంచి 28 వరకు కేరళలోని కాలికట్ విశ్వవిద్యాలయంలో జరగనున్న దక్షిణ మండల అంతర్ విశ్వ విద్యాలయ బ్యాడ్మింటన్ చాంపియన్‌షిప్‌లో జేఎన్‌టీయూ తరపున ప్రాతినిధ్యం వహిస్తారు. కార్యక్రమంలో విజిట్ ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ రమేష్ బాబు, ఇతర కళాశాలల ఫిజికల్ డైరెక్టర్లు, సీనియర్ బ్యాడ్మింటన్ క్రీడాకారులు పాల్గొన్నారు.

జేఎన్‌టీయూ హాస్టళ్ల తనిఖీ

బాలానగర్: జేఎన్‌టీయూ వైస్ ఛాన్స్‌లర్ టి. కిషన్ కుమార్ రెడ్డి, యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ క్యాంపస్‌లోని బాలుర హాస్టల్‌లో వసతులపై గురువారం తనిఖీ చేపట్టారు.ఈ సందర్భంగా హాస్టళ్లలో సౌకర్యాలు, ఆహార నాణ్యతపై ఆరా తీశారు.ఈ సందర్భంగా విద్యార్థులు అదనపు సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని కోరగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. గౌతమి పీజీ బాయ్స్, మంజీర, కిన్నెర బాయ్స్ హాస్టళ్లలోని స్టోర్ రూములు, వంట గదులను సందర్శించారు. తనిఖీల్లో ప్రిన్సిపాల్ డా. జి.వి. నరసింహా రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ డా. ఎ. రఘురామ్, హాస్టల్ వార్డెన్లు, డిప్యూటి హాస్టల్ వార్డన్లు పాల్గొన్నారు.

జేఎన్‌టీయూహెచ్ బాలుర హాస్టళ్లలో వీసీ ఆకస్మిక తనిఖీ







నవతెలంగాణ - కేపీహెచ్‌బీ:
జేఎన్‌టీయూహెచ్ వైస్‌ఛాన్సలర్ డాక్టర్ టి. కిషన్ కుమార్ రెడ్డి గురువారం యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ హైదరాబాద్ (యూసీఈహెచ్) క్యాంపస్‌లోని బాలుర హాస్టళ్లను ఆకస్మికంగా తనిఖీ చేశారు. గౌతమి పీజీ బాయ్స్, మంజీర, కిన్నెర హాస్టళ్లలోని వంటగది, స్టోర్ రూములు, భోజన ఏర్పాట్లను పరిశీలించారు. విద్యార్థులతో నేరుగా మాట్లాడి వసతులు, భోజన నాణ్యతపై వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా విద్యార్థులు అదనపు సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని కోరగా, త్వరలోనే ఏర్పాటు చేస్తామని వీసీ హామీ ఇచ్చారు. విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించడంతో పాటు వారి సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తామని తెలిపారు.ఈ తనిఖీల్లో యూసీఈహెచ్ ప్రిన్సిపాల్ డాక్టర్ జి.వి. నరసింహారెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ. రఘురామ్, హాస్టల్ వార్డెన్లు, డిప్యూటీ వార్డెన్లు పాల్గొన్నారు.

జేఎన్‌టీయూ బ్యాడ్మింటన్ పురుషుల జట్టు ఎంపిక



కూకట్‌పల్లి, న్యూస్‌టుడే: సౌత్ జోన్ అంతర విశ్వవిద్యాలయ పురుషుల బ్యాడ్మింటన్ పోటీలకు గురువారం జేఎన్‌టీయూ జట్టును అధికారులు ఎంపిక చేశారు. వర్సిటీ ఇండోర్ స్టేడియంలో జరిగిన ఎంపిక కార్యక్రమంలో వివిధ కళాశాలల నుంచి 65 మంది విద్యార్థులు పాల్గొనగా వారిలో ప్రతిభ చూపిన వారిని తుది జట్టుకు ఎంపిక చేశారు. ఎంపికైన జట్టు సభ్యులు డిసెంబరు 23 నుంచి 28 వరకు కేరళంలో జరగనున్న పోటీల్లో పాల్గొంటారని అధికారులు తెలిపారు.

దక్షిణ మండల అంతర్ విశ్వవిద్యాలయ బ్యాడ్మింటన్ టోర్నమెంట్‌కు జేఎన్‌టీయూహెచ్ జట్టు ఎంపిక



బ్యాడ్మింటన్ టోర్నెంట్‌కు ఎంపికైన జట్టు

కేపీహెచ్‌బీకాలనీ, నవంబర్ 19 (ఆంధ్రప్రభ) : దక్షిణ మండల అంతర్ విశ్వవిద్యాలయ బ్యాడ్మింటన్ టోర్నమెంట్‌లో పాల్గొనేందుకు జవహర్‌లాల్ నెహ్రూ టెక్నలాజికల్ యూనివర్సిటీ హైదరాబాద్ పురుషుల బ్యాడ్మింటన్ జట్టు ఎంపికలు ఘనంగా నిర్వహించారు. విశ్వవిద్యాలయ ఇండోర్ స్టేడియంలో జరిగిన ఈ ఎంపిక ప్రక్రియను జేఎన్‌టీయూహెచ్ స్పోర్ట్స్ కౌన్సిల్ కార్యదర్శి ప్రొఫెసర్ ఎన్.ఎస్.దిలీప్, డాక్టర్ నల్లగొండ అశోక్ పర్యవేక్షించారు. ఈ ఎంపికల్లో వివిధ కళాశాలలకు చెందిన 65 మంది క్రీడాకారులు పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. క్రీడాకారుల నైపుణ్యం, ఆటతీరు ఆధారంగా జట్టును ఎంపిక చేయనున్నారు. ఎంపికైన జట్టు డిసెంబర్ 23 నుంచి 28వ తేదీ వరకు కేరళలోని కాలికట్ విశ్వవిద్యాలయంలో జరగనున్న దక్షిణ మండల అంతర్ విశ్వవిద్యాలయ బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్‌లో జేఎన్‌టీయూహెచ్ తరపున ప్రాతినిధ్యం వహించనుంది. ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ రమేష్ బాబు, వివిధ కళాశాలల ఫిజికల్ డైరెక్టర్లు, సీనియర్ బ్యాడ్మింటన్ క్రీడాకారులు పాల్గొని ఎంపికల నిర్వహణలో సహకరించారు.

జేఎన్‌టీయూహెచ్ పురుషుల బ్యాడ్మింటన్ జట్టు ఎంపికలు



నవతెలంగాణ - కేపీహెచ్‌బీ:
దక్షిణ మండల అంతర్ విశ్వవిద్యాలయ బ్యాడ్మింటన్ టోర్నమెంట్‌లో పాల్గొనే జేఎన్‌టీయూహెచ్ పురుషుల జట్టు ఎంపికలు గురువారం విశ్వవిద్యాలయ ఇండోర్ స్టేడియంలో నిర్వహించారు.స్పోర్ట్స్ కౌన్సిల్ కార్యదర్శి ప్రొఫెసర్ ఎన్.ఎస్. దిలీప్, డాక్టర్ నల్లగొండ అశోక్ పర్యవేక్షణలో జరిగిన ఈ ఎంపికల్లో వివిధ కళాశాలలకు చెందిన 65 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. తమ ప్రతిభను ప్రదర్శించిన క్రీడాకారుల్లో నుంచి జట్టును ఎంపిక చేయనున్నారు.ఎంపికైన జట్టు డిసెంబర్ 23 నుంచి 28 వరకు కేరళలోని కాలికట్ విశ్వవిద్యాలయంలో జరిగే దక్షిణ మండల అంతర్ విశ్వవిద్యాలయ బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్‌లో జేఎన్‌టీయూహెచ్ తరపున పాల్గొననుంది. ఈ కార్యక్రమంలో వీఐజేఐటీ ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ రమేష్ బాబు, వివిధ కళాశాలల ఫిజికల్ డైరెక్టర్లు, సీనియర్ బ్యాడ్మింటన్ క్రీడాకారులు పాల్గొన్నారు.